మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :87 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 24-08-2024 పేజీలు :4 వెల : 2రూ


## రుణమాఫీపై మొదలైన రణం..

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో రుణమాఫీ అమలుపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. చాలామంది రైతులకు మాఫీ చేయకుండా ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. సాంకేతిక కారణాల వల్ల కొందరికి మాఫీ కాలేదని.. అర్హులందరికీ మాఫీ జరుగుతుందని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. తాజాగా యాదాద్రి ఆలయ కేంద్రంగా రుణమాఫీ పాలిటిక్స్ హీటెక్కాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేత మధ్య రుణమాఫీ వివాదం ముదురుతోంది. రుణమాఫీ వివాదంలోకి దేవుళ్ళను లాగుతున్నారా..? అంటే హరీష్ రావు టెంపుల్ టూర్ అందుకే అంటోంది కాంగ్రెస్.సవాళ్లు.. ప్రతి సవాళ్లు.. రాష్ట్ర రాజకీయాలన్నీ రుణమాఫీ కేంద్రంగానే సాగుతున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. రుణమాఫీ అయిందని కాంగ్రెస్, కాలేదని బీఆర్ఎస్ నేతలు సవాళు ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు. 49వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని, డిసెంబర్ నెలలో చెప్పిన రేవంత్ సర్కార్.. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో 40వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరి ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు.. కేబినెట్‌లో నిర్ణయించిన 31వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. బడ్జెట్ కేటాయింపుల్లో 26వేల కోట్లకు




కుదించారని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని, 17వేల కోట్లను మాఫీ చేశామని రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

**బీఆర్ఎస్ పాప పరిహార సంకల్ప ప్రమాణం**

%తాజాగా యాదాద్రి ఆలయ కేంద్రంగా రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య రుణమాఫీ వివాదం ముదురుతోంది. రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా ప్రమాణం చేసి మాట తప్పారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రుణమాఫీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల్ని మోసం చేశారని మండిపడుతున్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి మాట తప్పారని, ప్రజలకు ఆ పాపం చుట్టుకోకుండా మాజీ మంత్రి హరీష్‌రావు ఆలయాల యాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా యాదాద్రి ఆలయానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అనుచరులతో కలిసి హరీష్ రావు వచ్చారు. ఆలయ తూర్పు రాజగోపురం ఎదుట మాడవీధుల్లో ఓ పూజారితో పాప పరిహార సంకల్ప ప్రమాణం చేశారు. తర్వాత ఆలయంలోకి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు.

## గద్దర్ అవార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




**నమస్తే హైదరాబాద్ :** గద్దర్ పేరుతో అవార్డులు ఇస్తామని ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణను మొదలుపెట్టింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి.. గద్దర్ అవార్డుల విధి విధానాలు, నియమ నిబంధనలు, లోగోను రూపొందించేందుకు సినీ ప్రముఖులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ అవార్డుల కమిటీకి ఛైర్మన్‌గా బి.నర్సింగరావు, వైస్ ఛైర్మన్‌గా నిర్మాత దిల్ రాజును నియమించింది. అలాగే కమిటీ సలహాదారులుగా రాఘవేంద్రరావు, అందెశ్రీ, తమ్మారెడ్డి భరద్వాజ, అల్లు అరవింద్, గుమ్మడి వెన్నెల, తనికెళ్ల భరణి, దగ్గుబాటి సురేష్ బాబు, చంద్రబోస్, ఆర్.నారాయణమూర్తి, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, సానా యాదిరెడ్డి, హరీశ్ శంకర్, బలగం వేణుతో పాటు ఎఫ్‌డీసీఎండీ మెంబర్ కన్వీనర్‌గా కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.ఎఫ్‌డీసీ ఈ కమిటీతో చర్చించి తదుపరి కార్యాచరణ మొదలుపెట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. గద్దర్ పేరిట అవార్డులు ఇస్తామని ప్రకటించినా టాలీవుడ్ నుంచి తమను ఎవరూ సంప్రదించలేదని సీఎం రేవంత్‌రెడ్డి కామెంట్స్‌తో తెలుగు ఫిల్మ్ ఛాంబర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ రంగంలోకి దిగాయి. గద్దర్ అవార్డులపై తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో చర్చించి, విధి విధానాలను రూపొందించి ప్రభుత్వానికి అందజేశాయి. ఆ నివేదికల ఆధారంగా ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌తో పాటు, కమిటీ సభ్యులను ఎంపిక చేసి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.

## నా ఇల్లు అక్రమమైతే మీరే కూల్చేయండి..

### కేటీఆర్‌కు పొంగులేటి సవాల్



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: హిమాయత్ సాగర్ బఫర్ జోన్‌లో తన ఇల్లు ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ఆరోపించడంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్మండిపడ్డారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తన ఇల్లు ఇంచు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నా టేప్ పెట్టి కొలిచి కూలగొట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని కోరారు. దమ్ముంటే కేటీఆర్, హరీశ్ రావు తన ఇల్లు బఫర్ జోన్‌లో ఉందని నిరూపించాలని ఛాలెంజ్ విసిరారు.నా ఇల్లు హిమాయత్ సాగర్ బఫర్ జోన్‌లో ఉందని కేటీఆర్ తొత్తులు అంటున్నారు. బీఆర్ఎస్‌తోపాటు ఆ పార్టీ మాజీ నేతలు నాపై బురద జల్లాలని చూస్తున్నారు. సామాన్యులకు ఇబ్బందులు ఎదురుకావొద్దని సీఎం రేవంత్ హైడ్రా(%న్ణ=ూా%) ఏర్పాటు చేశారు. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలను బీఆర్ఎస్ సర్కార్ పట్టించుకోలేదు. హైడ్రా ద్వారా ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలనేదే మా ఉద్దేశం. ప్రభుత్వ చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రాను మంచి ఉద్దేశంతోనే తెచ్చాం. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోని నిర్మాణాలకు అనుమతించట్లేదు. నిబంధనలు అతిక్రమించిన కట్టడాలనే కూల్చివేస్తున్నాం. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో జరిగిన నిర్మాణాలు. నా ఇల్లు అక్రమంగా ఉంటే.. వెంటనే కూల్చివేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ఆదేశిస్తున్నా. అధికారులకు బదులు బీఆర్ఎస్ నేతలే వెళ్లి కొలతలు తీయండి. అక్రమ కట్టడం అని తేలితే.. కూల్చేయండి" అని పొంగులేటి.. కేటీఆర్‌కు సవాల్ విసిరారు.

## టీ-ఫైబర్ డీపీఆర్ ఆమోదించాలని కేంద్ర మంత్రిని కోరిన రేవంత్ రెడ్డి..

**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ: టీ-ఫైబర్ డీపీఆర్ ఆమోదించాలంటూ కేంద్ర కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికోరారు. ఢిల్లీ పర్యటనలో ఆయన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ మేరకు టీ-ఫైబర్ ద్వారా గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు నెట్‌వర్క్ కల్పించాలంటూ విజ్ఞప్తి చేశారు. టీ-ఫైబర్ ద్వారా తెలంగాణలోని 65వేల ప్రభుత్వ కార్యాలయాలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో 63లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30లక్షల ఇళ్లకు నెలకు కేవలం రూ.300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ-ఎడ్యుకేషన్ సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. టీ-ఫైబర్ అమలుకు గానూ జాతీయ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ (ఎన్ఎఫ్ఓఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను తెలంగాణ ప్రభుత్వానికి త్వరగా అందించాలని జ్యోతిరాదిత్య సింధియాకు విజ్ఞప్తి చేశారు. ఎన్ఎఫ్ఓఎన్ మొదటి దశ నుంచి భారత్ నెట్ మూడో దశకు మార్చడానికి పంపించిన డీపీఆర్‌ను ఆమోదించాలని సీఎం కోరారు. భారత్ నెట్ ఉద్యమి ప్రోత్సాహక పథకాన్ని టీ-ఫైబర్‌కు వర్తింపజేయాలని విన్నవించారు. టీ-ఫైబర్ కోసం



రూ.1,779కోట్ల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని కేంద్ర మంత్రిని రేవంత్ రెడ్డి కోరారు. మరోవైపు ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానం పెద్దలను కలవనున్నారు. తెలంగాణ "ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ" (పీసీసీ) నూతన అధ్యక్ష పదవితోపాటు, మంత్రి వర్గ విస్తరణపై పార్టీ పెద్దలతో చర్చించనున్నారు. అలాగే పలువురు కేంద్ర మంత్రులను సైతం కలుస్తున్నారు. దీని కోసం గురువారం రాత్రే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్సీలతో కలిసి ఆయన బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు.

## సీఎం ఉండాల్సింది ఢిల్లీలో కాదు.. తెలంగాణ గల్లీలో



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగస్టు 23: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం ఢిల్లీ యాత్రపై మండిపడ్డారు. రుణమాఫీ అవ్వక రైతులు అల్లాడుతుంటూ ఢిల్లీ యాత్రలు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌కు దమ్ముంటే చల్లో పల్లెకు రావాలంటూ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఉండాల్సింది ఢిల్లీలో కాదని.. తెలంగాణ గల్లిలో అంటూ వ్యాఖ్యలు చేశారు. ట్విట్టర్ వేదికపై ముఖ్యమంత్రిపై కేటీఆర్ ఛాలెంజ్ చేశారు.

## పాపం నిండు గర్భిణీ ప్రసవం కోసం వస్తే..!

**నమస్తే హైదరాబాద్ :** ఎన్ని విమర్శలు వస్తున్నా సరే ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది తీరు మాత్రం మారడం లేదు. అది జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి. కానీ అక్కడే వైద్యుల నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తుంది. పురిటి నొప్పులతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణి పట్ల వైద్యుల చూపిన నిర్లక్ష్యంతో.. ఆ మహిళ కుర్చీలోనే డెలివరీ

## తెలంగాణలో క్రీడల అభివృద్ధిపై కేంద్రమంత్రితో రేవంత్ భేటీ..

**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ: ఒలింపిక్స్, ఆసియన్, కామన్‌వెల్త్ గేమ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మనుసుఖ్ మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు హైదరాబాద్‌ను వేదిక చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి మనుసుఖ్ మాండవీయాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో



కలిసి సీఎం భేటీ అయ్యారు.


2లో

# తెలంగాణలో క్రీడల అభివృద్ధిపై కేంద్రమంత్రితో రేవంత్ భేటీ..

అన్నీ మౌలిక సదుపాయాలు ఉన్నాయి..

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపారు. హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు సంబంధించి వసతులు ఉన్నాయని సీఎం వివరించారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్ వేదికగా జరిగిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.

నిధులు ఇవ్వండి..

తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాల్ని వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్నీ రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయనకు చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ఆర్థికసాయం అందజేయాలని మాండవీయను కోరారు. క్రీడా వసతుల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని తెలంగాణకు పెంచాలని విన్నవించారు. జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# సీఎం ఉండాల్సింది ఢిల్లీలో కాదు.. తెలంగాణ గల్లీలో

'సీఎం రేవంత్ కు దమ్ముంటే... చలో ఢిల్లీ కాదు.. చలో పల్లె చేపట్టాలి.. రుణమాఫీ కాక లక్షలాది రైతులు రగిలిపోతుంటే.. వారివైపు కన్నెత్తి కూడా చూడకుండా హస్తిన యాత్రలా..?? ఒకటి కాదు.. రెండుకాదు.. ఎనిమిది నెలల్లో.. ఏకంగా 20 సార్లు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడతారా..?? రిమోట్ కంట్రోల్ పాలనతో రైతులను బలి చేస్తారా..?? ఎన్నికల్లో అన్నీ గాలి మాటలు చెప్పారు.. గద్దెనెక్కగానే గాలిమోటర్లలో ఊరేగుతున్నారు.. మీ యాత్రలతో తెలంగాణ ప్రజలకు ఒరిగిన ప్రయోజనమేంటి..?? అన్నదాతలను ఆగంచేసి.. దేశ రాజధాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తే.. రైతుల తండ్లాట తీర్చేదెవరు.. రుణమాఫీ పూర్తిచేసెదెవరు..?? అధిష్టానం మెప్పు కోసం పగలూ రాత్రి తపన తప్ప.. అన్నం పెట్టే రైతుల తిప్పల గురించి ఆలోచించే తీరిక లేదా..?? రైతులకేమో మాయమాటలు.. ఢిల్లీ పెద్దలకు మాత్రం మూటలా?? 20 సార్లు చేపట్టిన ఢిల్లీ యాత్రలతో తెలంగాణకు దక్కింది.. "గుండుసున్నా" ఓవైపు డెంగీ మరణాలు.. మరోవైపు పెరుగుతున్న నేరాలు.. ఇంకోవైపు అన్నదాతల ఆందోళనలు.. గాడితప్పిన పాలనతో.. రాష్ట్రమంతా అట్టుడుకుతున్న ఈ విపత్కర పరిస్థితుల్లో.. ముఖ్యమంత్రి, మంత్రులు ఉండాల్సింది.. ఢిల్లీలో కాదు.. తెలంగాణ గల్లీల్లో.. రాష్ట్రాన్ని గాలికొదిలేసి.. అన్నదాతలను అరిగోస పెట్టి.. హైకమాండ్ ఆశీస్సుల కోసం ప్రతిక్షణం పాకులాడితే.. తెలంగాణ సమాజమే ఏదోరోజు కుర్చీ లాగేయడం తథ్యం.. జై కిసాన్ జై తెలంగాణ" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# పాపం నిండు గర్భిణీ ప్రసవం కోసం వస్తే..!

అయింది.నల్లగొండ జిల్లా నేరేడుగోమ్మకు చెందిన అశ్వినికి పురిటి నొప్పులు రావడంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో నల్లగొండ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి శుక్రవారం(ఆగస్ట్ 23) తెల్లవారు జామున తరలించారు. మూడవ కాన్పుకు పురిటి నొప్పులతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ ఆస్పత్రిలో చేర్చుకోవడానికి వైద్య సిబ్బంది నిరాకరించింది. పురిటి నొప్పులు వస్తున్నాయని చెప్పినా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఆసుపత్రిలో చేర్చుకోవడానికి ఒప్పుకోకపోవడంతో గర్భిణీ అశ్వనీ కుర్చీలో కూర్చుండగానే తీవ్ర రక్తస్రావం అయింది. కుర్చీలోనే అశ్విని మగ బిడ్డకు జన్మనిచ్చింది. పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన తన కూతురిని ఆసుపత్రిలో చేర్చుకునేందుకు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఎంత బతిమాలినా వైద్యులు సిబ్బంది పట్టించుకోలేదని అశ్విని బంధువులు ఆరోపిస్తున్నారు. గత్యంతరం లేక కుర్చీలోనే కూర్చొని తీవ్ర రక్తస్రావంతో ప్రసవించిందని చెబుతున్నారు. దీంతో రక్తస్రావం చూసిన వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్కసారిగా పరుగులు పెట్టి నానా హంగామా చేశారు. పురిటి నొప్పులతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యుల తీరుపై బాధితురాలి కుటుంబ సభ్యులు మండి పడుతున్నారు. తక్షణమే వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలంటూ బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు హాస్పటల్ ముందు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ పూర్ణ చందర్ హాస్పటల్ వచ్చారు. వెంటనే ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ వైద్య సేవ కోసం వచ్చే నిరుపేద రోగుల పట్ల ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాలంటూ అధికారులను సిబ్బందిని ఆదేశించారు.

# మిసెస్ సౌత్ ఇండియాగా పర్షారెడ్డి




నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : తెలంగాణకు చెందిన వర్షారెడ్డి ఇటీవలె కేరళలోని కోయంబత్తూర్లో నిర్వహించిన మిసస్ సౌత్ ఇండియా 2024 విజేతగా నిలిచింది. శుక్రవారం మాదాపూర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎగాసెస్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ జెబితా అజిత్ వర్షారెడ్డికి కిరీటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజేత వర్షారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ నుంచి ప్రాతినిథ్యం వహించి విజేతగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. 2012లో ఆంధ్రప్రదేశ్ నుంచి మిస్ సౌత్ ఇండియా పోటీలో ప్రాతినిథ్యం వహించినట్లు తెలిపింది. సమానత్వం కోసం పోరాడటానికి, అవసరమైన వారికి అండగా నిలిచేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కాగా ఈ పోటీల్లో దక్షిణ భారత రాష్ట్రాల నుంచి 12 మంది పోటీదారులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెగాసెస్ చైర్మెన్ డాక్టర్ అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హెల్త్ క్యాంపును పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

పోచారం ఆగస్టు 23 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్,పోచారం మున్సిపల్ పరిధి అన్నోజిగూడ శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలోనీ మల్టి పర్పస్ ఫక్షన్ హల్ లో ఈ ఎస్ ఐ హాస్పటల్,సనత్ నగర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపు ను పరిశీలించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దాదాపు 170 మంది మున్సిపల్ కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు, అలాగే వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. పోచారం మున్సిపాలిటీ చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది, మరియు కాలనీవాసులు ఈ క్యాంపును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ పశ్య వేమన రెడ్డి, కౌన్సిలర్ లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, కో అప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, ఏ ఈ మహిపాల్, నాయకులు నల్ల వెల్లి శేఖర్ ముదిరాజ్,శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, డా



వెన్నల, మిథున్, రితేష్, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో ప్రశ్నించిన వారిపై దాడులు, కేసులు పెట్టించిన ఘనత మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ది..!

## కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న మాదిగ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 23 : బిఆర్ఎస్ ప్రభుత్వం గత 9సంవత్సరాల పాలనలో నియోజకవర్గంలో దళిత బంధు పథకం పై ప్రశ్నించిన దళితులపై కేసులు పెట్టిన చరిత్ర మాజీ ఎంఎల్ఏ గాదరి కిషోర్ దేనని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారెంటీలను అమలు చేసిన విధానాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ నిన్న తిరుమలగిరి కేంద్రంగా ధర్నా నిర్వహించారు. స్వయంగా రైతుల ఖాతాల్లో 2 లక్షల రుణమాఫీ ఒకేసారి అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని తప్పుపట్టడాన్ని తీవ్రంగా ఖండించారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సుమారు 31 వేల కోట్ల నిధులతో రుణమాఫీ జరుగుతుంటే, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపకపోగా జ్ఞానం లేని ప్రతిపక్షాలకు నిన్న జరిగిన సంఘటన తగిన గుణపాఠం ఇప్పటికైనా ప్రతిపక్షాల బుద్ధి మారాలని ప్రభుత్వానికి సహకరించే విధంగా వాళ్లకు జ్ఞానం కల్పించాలని యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని వేడుకుంటున్నాం. ఎవరైతే రైతులకు ఇంకా రైతు రుణమాఫీ కానీ వారు వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామేలు తుంగతుర్తి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేయడానికి రాష్ట్ర మంత్రులను మరి ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పర్యాయాలు కలిసి ఈ ప్రాంత సమస్యలను నిరంతరం తెలియజేస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో కంకణ బద్ధులై ఉన్నారు గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పనిచేసిన గాదరి కిషోర్ నీవు చేసిన అభివృద్ధి ఏది? నీవు నియోజకవర్గానికి చేసింది ఏం లేదని ఎద్దేవా చేశారు. రుణమాఫీ జరగని రైతుల లిస్టు తక్షణమే బ్యాంకు అధికారులు సమీకరించి, యుద్ధ ప్రాతిపదికపై జిల్లా ,రాష్ట్ర అధికారులకు పంపించి, మిగిలిన రైతుల రుణమాఫీ జరిగే విధంగా కృషి చేయాలని కోరారు...


# నాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు లో పాల్గొన్న ఎస్ఐ ఎం.ఐలయ్య

నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 23) నాగారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల యంధు నిర్వహించిన "మాధకద్రవ్యాల పై అవగాహన సదస్సు"లో సి ఐ రఘువీర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు నాగారం ఎస్ ఐ ఎమ్ .ఐలయ్య పాల్గొని విధ్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా ఎస్సై ఎమ్.ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు బానిస కావద్దని, జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని విద్యార్థి దశ నుండే ఆ లక్ష్యాన్ని చేరేందుకు ప్రణాళిక రూపందించుకోవాలని,సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని, తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు



సూచించారు.ఉపాధ్యాయులకు తమ పాఠశాల విద్యార్థులకు మార్గనిర్దేశము చేయాలని సూచించినారు. ఈ కార్యక్రమములో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న , పి సి ఎల్లయ్య, పోలీస్ సిబ్బంది , పాఠశాల యజమాన్యం , విధ్యార్తులు పాల్గొన్నారు

# నాడు పశువుల కాపరి, నేడు పిహెచ్డి హోల్డర్



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మునగాల మండలం విజయు రాఘవపురం (రామసముద్రం) అనే మారుమూల గ్రామంలో నిరు పేద కుటుంబం జన్మించి,, చిన్నతనంలో చదువు విలువ తెలియక, తమ కుటుంబంలో ఉన్న పశువులను పది సంవత్సరాల వరకు కాపరిగా ప్రయాణం కొనసాగించి తన కుటుంబంలోని పెద్దన్నయ్య ద్వారా తన పాఠశాలలో నేరుగా మూడవ తరగతి లోకి అడుగుపెట్టడం జరిగింది, ఆ రోజు నుండి నేటి వరకు పిహెచ్డి పట్టా పొందే వరకు వెనుతిరగకుండా ప్రయాణం కొనసాగించినాడు, చదువుకునే సమయంలోనే ఉద్యమాలలో పాల్గొంటు ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు మనం ఏ సమాజం నుంచి అయితే వచ్చిన ఆ సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని భావనతో, సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ, ఇటు చదువులు కొనసాగిస్తూ, ఇటు జీవితంలో ఎన్నో కష్టాలను నష్టాలను ఎదుర్కొంటూ, మన జీవితాలను మార్చే ఆయుధం చదువు ఒక్క టే అనే స్ఫూర్తితో దేశంలోనే అత్యంత అయినటువంటి చదువు అయినా పిహెచ్డి కంప్లీట్ చేయడం జరిగింది. అదే సమయంలోనే బి కే పెంటయ్య హాస్టల్లో చేరి విద్యకు ఉండేటటువంటి విలువలను గౌరవాన్ని తెలుసుకొని తన విద్యా ప్రస్థానాన్ని కష్టమైన కానీ కొనసాగిస్తూనే , తను డిగ్రీ చదువుతున్న రోజుల్లోనే వివాహం చేసుకొని వెంటనే పిల్లలు, వైవాహిక జీవితాన్ని గడుపుతూ కొన్ని సంవత్సరాల పాటు ప్రైవేటు టీచర్గా పని చేసి డిగ్రీ అయిపోయిన తర్వాత ఆగిపోయిన తన విద్యను మళ్లీ కొనసాగించి ఎంతో కష్టపడి ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధక విద్యార్థిగా కొనసాగుతూ కొన్ని సదుపాయాలు లేకున్నా ,విద్య అందుకోలేని సామాజిక వర్గం అని ముద్ర వేయబడిన కులం నుంచి నేడు అత్యున్నత స్థాయి పీహెచ్డీ పూర్తి చేసి నేడు ఉస్మానియా యూనివర్సిటీ జాగ్రఫీ శాఖ నుంచి ప్రొఫెసర్ లక్ష్మయ్య సార్ గైడెన్స్ లో( అప్లికేషన్ ఆఫ్ జి ఐ ఎస్ అర్బన్ ల్యాండ్ యూజ్ చేంజెస్ ఇన్ సూర్యాపేట మున్సిపల్ ఏరియా నల్గొండ డిస్ట్రిక్ట్ తెలంగాణ ఇండియా) డాక్టరేట్ పట్టాను కత్తి వీరన్న అందుకోవడం జరిగింది. ఈ సమయంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అని ఆయన అన్నారు.

# వృత్తి విద్యా కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు...

- సెట్విన్ లో శిక్షణ పొందిన సుమారు 300 మంది విద్యార్థులకు పరీక్షలు..
- వచ్చే మంగళవారం నుండి కొత్త బ్యాచ్ ప్రారంభం - -
- పీర్జాదిగూడ సెట్విన్ ఇంచార్జ్ వనజ.






మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలో "తెలంగాణ యూత్ సర్వీసెస్" ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సెట్విన్ సెంటర్ లో హైదరాబాద్ నగరంలోని వివిధ సెట్విన్ కేంద్రాలలో శిక్షణ పొందిన సుమారు 300 వందల మంది విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలను మున్సిపల్ కమిషనర్ త్రిళేశ్వర్ రావు, సెట్విన్ ఇంచార్జ్ వనజ కలిసి పరిశీలించారు. నేటి ఆధునిక ప్రపంచంతో ప్రతి ఒక్కరూ పోటిపడే విదంగా మెజార్టీ మహిళలు ప్రస్తుతం తమకు ఇష్టమైన రంగాల్లో శిక్షణ పొంది విజయాలను సాదిస్తున్నారని తెలిపారు. నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న మహిళలలకు సెట్విన్ ఓ వారధిలా మారి ఉద్యోగ, ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయడం సంతోషంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతీయువకులకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ పొందటం ద్వారా ఉపాధి అవకాశాలు సులభతరం అవుతుందన్నారు.ఇక్కడ బ్యూటీషియన్, ప్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్కు, టైలరింగ్,జ్యూట్ బ్యాగులతయారి, ఏసీ, రిఫ్రిజిరేటర్ తదితర 22 కోర్సులలో శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి పొందుతున్నారన తెలిపారు. భవిషత్తులో యువతీ యువకులకు మరింత మెరుగైన రంగాలలో శిక్షణ అందించాలనే సంకల్పంతో మరిన్ని కోర్సులు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇంచార్జ్ వనజ తెలిపారు. వచ్చే మంగళ వారం నుండి కొత్త బ్యాచ్ ప్రారంభం అవుతున్నందున ఆసక్తి కలిగిన వారు పూర్తి వివరాలకోసం 7207816959 నెంబర్కు సంప్రదించగలరు.

# ఉప్పల్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా..ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (నమస్తే హైదరాబాద్) : ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని భవాని నగర్ లో 18 లక్ష ల నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తుకు శంకు స్థాపన చేశారుఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ఏ ఈ కీర్తి గారు , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి..

## బోడుప్పల్ లో పర్యటించిన అధికారులు



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్ ):బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పలు చెరువులను అతిత్వరలో సుందరికరణ చేస్తామని హెచ్ ఎండీఏ అధికారులు తెలిపారు. ఈ మేరకు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి బోడుప్పల్ లోని లు చెరువులను సందర్శించారు. అనంతరం త్వరిత గతిన చెరువుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ మేనేజర్, ఏహెచ్ఎండీఏ డీఈ,మున్సిపాల్ డీఈ,డిప్యూటీ,మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,సింగిరెడ్డి పద్మారెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు పులకండ్ల జంగారెడ్డి,కార్పొరేషన్ డీఈఈ,ఏఈఈ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న చెరువులను పూర్తి స్థాయిలో పరిరక్షించేందుకు విశేషంగా కృషి చేస్తున్నామని అందులో భాగంగానే చెరువుల సుందరీకరణపై దృష్టి సారించామని అన్నారు.

# క్రెడాయి ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో పాల్గొన్న జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి, (నమస్తే హైదరాబాద్ )"క్రెడాయి హైదరాబాద్"వారి అధ్వర్యంలో నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద అగస్ట్ 23,24,25 తేదీలలో 3రోజుల పాటు జరగనున్న "ప్రాపర్టీ షో" ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కా వెంకట్ రెడ్డి కలిసి పాల్గొన్నారు

# ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన ఉత్తం దంపతులు

**హుజూర్ నగర్ మరియు కోదాడ నియోజక వర్గాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి ల కృషితో 11కోట్ల రూపాయలతో 28 గ్రామ పంచాయతీ భవనాలు మరియు 45 అంగన్వాడి భవనాలు మంజూరయ్యాయి**

నమస్తే హైదరాబాద్ : ఈ మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గారు యం. జి. ఎన్. ఆర్. ఇ . జి. ఎస్. నిధులతో ఈ క్రింది పనులు మంజూరు చేస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు హుజూర్ నగర్ నియోజకవర్గంలో 11 గ్రామపంచాయతీ భవనాలు, కోదాడ నియోజకవర్గంలో 17 గ్రామపంచాయతీ భవనాలు %ద% హుజూర్ నగర్ నియోజకవర్గంలో 11 అంగన్వాడీ భవనాలు, కోదాడ నియోజకవర్గంలో 34 అంగన్వాడి భవనాలు మంజూరయ్యాయి ఒక్కో గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి రూ 20లక్షలు, అంగన్వాడి భవన నిర్మాణానికి 12 లక్షలు చొప్పున నిధులు కేటాయించారు గ్రామపంచాయతీ భవనాలు మంజూరైన గ్రామాల వివరాలు

హుజూర్ నగర్ నియోజకవర్గంలోచింతలపాలెం మండలంలో రేబల్లె, గరిడేపల్లి మండలంలో వెంకట్రాంపురం, హుజూర్ నగర్ మండలంలో గోపాలపురం, కరక్కాయల గూడెం, మఠంపల్లి మండలంలో బీల్యా నాయక్ తండా, చెన్నాయిపాలెం, రఘునాధపాలెం, సుల్తాన్ పూర్ తండా, మేళ్లచెరువు మండలంలో కప్పల కుంట తండా, పాలకవీడు మండలంలో రాఘవాపురం చెరువు తండా లకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయి కోదాడ నియోజకవర్గంలోలిఅనంతగిరి మండలంలో కొత్తగూడెం,పాలారం తండా, పాలారం, పాత గోల్ తండా, వసంతాపురం, వాయిల సింగారం,చిలుకూరు మండలంలో ఆర్లె గూడెం, పోలేని గూడెం, రామాపురం, కోదాడ మండలంలో గుడిబండ, కాపుగల్లు, రెడ్ల కుంట, తొగర్రాయి, మంగలి తండా, మోతె మండలంలో నేరేడువాయి , నామవరం, నడిగూడెం మండలంలో నడిగూడెం లకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయి.

అంగన్వాడి భవనాలు మంజూరైన సెంటర్ల వివరాలు.



హుజూర్ నగర్ నియోజక వర్గంలో....

ంతలపాలెం మండలంలో అడ్లూరు, దొండపాడు గుడిమల్కాపురం, గరిడేపల్లి మండలంలో కాల్వపల్లి, హుజూర్ నగర్ మండలంలో మాచారం, బూరుగడ్డ, కరక్కాయల గూడెం , నేరేడుచర్ల మండలంలో నేరేడుచర్ల , పాలకవీడు మండలంలో జాన్ పహాడ్, మహంకాళి గూడెం మఠంపల్లి మండలంలో బక్క మంతుల గూడెం అంగన్వాడి సెంటర్లకు నూతన భవనాలు మంజూరయ్యాయి కోదాడ నియోజకవర్గంలో.

అనంతగిరి మండలంలో అమీనాబాద్, అనంతగిరి, బొజ్జ గూడెం తండా, పాలారం తండా, పాలారం, పాత గోల్ తండా, శాంతినగర్, వాయిల సింగారం,కొత్తగూడెం, చిలుకూరు మండలంలో ఆర్లెగూడెం1వ సెంటర్, ఆర్లెగూడెం 2 వసెంటర్, చిలుకూరు 5 వ సెంటర్, కొండాపురం 1వ సెంటర్, రామాపురం 1వ సెంటర్, రామాపురం 2వ సెంటర్, రామచంద్ర నగర్ 1వ సెంటర్, కోదాడ మండలంలో గణపవరం, కాపుగల్లు 1వ సెంటర్ ,కాపుగల్లు 2వ సెంటర్ , కూచిపూడి, మోతె మండలంలో హుస్సేనాబాద్ 1వ సెంటర్, మోతె 2వ సెంటర్, నామవరం 2వ సెంటర్, ఉర్లుగొండ 2వ సెంటర్, మునగాల మండలంలో నేలమర్రి 2వ సెంటర్, మిట్టగూడం, నడిగూడెం మండలం లో నడిగూడెం 1వ సెంటర్, నడిగూడెం 2వ సెంటర్, నడిగూడెం 3వ సెంటర్, కాగిత రామచంద్రపురం, బృందావనపురం,బి తెల్లబెల్లి, రత్నవరం, సిరిపురం సెంటర్లకు భవనాలు మంజూరయ్యాయి.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని వ్యక్తిగతంగా విమర్శిస్తే సహించబోమన్న,,,,,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి,,,



నమస్తే హైదరాబాద్ : నిరంతరం ప్రజల కోసం పాటుపడే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని వ్యక్తిగతంగా విమర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ని ఉరికిచ్చి కొడతాం అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు హెచ్చరించారు, శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్థానిక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లిపార్టీ కార్యాలయం ఆక్రమణ, కూల్చివేతకు సంబంధించి ప్రభుత్వ అధికారులు చూసుకుంటారని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మతి స్థిమితం కోల్పోయి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని నోటికి వచ్చినట్లు, వ్యక్తిగతంగా విమర్శిస్తున్నాడని ఆరోపించారు, ఇష్టం వచ్చినట్టుగా నోటికి వచ్చినట్టు మాట్లాడితే మా దమ్ము ఏంటో చూపిస్తాంలిఅని గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు 54 వేల ఓట్ల మెజార్టీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని గెలిపించి కంచర్ల భూపాల్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు, , గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండలో ఒక్క రోడ్డు తప్ప చేసింది ఏమీ లేదనిప్రతి గ్రామంలో ట్రాన్స్ఫార్మర్లు, రోడ్లు, నల్గొండ నియోజకవర్గంలో వరద కాలువలు ఏర్పాటు చేసింది మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డేలిఅన్నరు,, లిసొంత నిధులతో కూడా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాడని.ఇప్పటికైనా కంచర్ల భూపాల్ రెడ్డి తన భాష మార్చుకోవాల న్నా రు,,, కంచర్ల భూపాల్ రెడ్డి రౌడీ రాజకీయం చేస్తున్నారని లికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లగొండ నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఘర్షణలు చోటు చేసుకున్న దాఖలాలు లేవ న్నా రు,,

# సినిమా



## అందరివాడు మూవీ హీరోయిన్ గుర్తుందా.?



మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో అందరివాడు సినిమా ఒకటి. శ్రేణి వైట్ల దర్శకత్వంలో వచ్చిన ఈ సీనియమా బాక్సాఫీస్ దగ్గర అంతగా ఆకట్టుకోలేకపోయింది. 2005లో విడుదలైన ఈ సినిమాలో చిరంజీవి డ్యూయల్ రోల్‌లో నటించి మెప్పించారు. టబు, రిమీ సేన్ హీరోయిన్స్‌గా నటించారు. ఈ సినిమాలో చిరంజీవి తన కామెడీతో ప్రేక్షకులను మెప్పించారు. టీవీ చానల్ లో రిపోర్టరుగా, మేస్త్రీగా నటించి మెప్పించారు. ఈ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా నటించిన రిమీ సేన్ గుర్తుందా.? అందరివాడు సినిమాలో చిరంజీవి, రిమీ సేన్ మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక అందరివాడు సినిమా తర్వాత ఈ అమ్మడు ఎక్కువగా కనిపించలేదు. ఇంతకూ ఆ అమ్మడు ఇప్పుడు ఎలా ఉంది.? ఎక్కడ ఉంది.?రిమీ సేన్ బెంగాలీ, హిందీ సినిమాల్లో ఎక్కువగా నటించింది. రిమీసేన్ అసలు పేరు సుభమిత్ర సేన్. చిన్నప్పటి నుండి నటి కావాలని కన్న కలలు నిజం చేసుకోవాలని చదువు పూర్తయ్యాక కోల్‌కతా నుండి ముంబైకి వచ్చింది ఈ చిన్నది. అమీర్ ఖాన్‌తో కోకా-కోలా యాడ్ లోనూ నటించింది. తెలుగులో ఇదే నా మొదటి ప్రేమలేఖ (2001) సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. హిందీలో ధూమ్ (2004), క్యోన్ కి (2005), గరం మసాలా (2005), గోల్‌మాల్ (2006) వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో నటించింది.2015లో బిగ్ బాస్ రియాల్టీ షోలో పాల్గొంది. తెలుగులో ఇదే నా మొదటి ప్రేమలేఖ (2001), నీ తోడు కావాలి (2002), అందరివాడు (2005) తెలుగు చిత్రాలలో కూడా నటించింది. ఇక ఈ అమ్మడు సినిమాలకు దూరంగా ఉంటోంది. కానీ సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఈ అమ్మడు ఇప్పుడు అంతకు మించి అందంతో ఆకట్టుకుంటోంది. ఈ అమ్మడి గ్లామరస్ ఫోటోలు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఈ బ్యూటీ లేటెస్ట్ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.



# సిగరెట్ తాగడం వల్ల పెదవి క్యాన్సర్?



ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు ప్రతి సంవత్సరం వేగంగా పెరుగుతున్నాయి. క్యాన్సర్ అనేది శరీరంలోని ఏ భాగంలోనైనా సంభవించే వ్యాధి. ఊపిరితిత్తులు, రొమ్ము, కడుపు క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ గురించి మీరు సాధారణంగా విని ఉండవచ్చు. కానీ క్యాన్సర్ పెదవులపై కూడా వస్తుందని మీకు తెలుసా. దీన్నే పెదవుల క్యాన్సర్ అంటారు. ఇతర క్యాన్సర్‌లతో పోలిస్తే దీని కేసులు తక్కువగా ఉన్నప్పటికీ, పెదవి క్యాన్సర్‌కు సంబంధించిన కొన్ని లక్షణాలు ఇప్పటికీ ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో మీరు పెదవి క్యాన్సర్ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.పెదవుల చర్మంపై పెదవుల క్యాన్సర్ వస్తుంది. ఇది ఎగువ లేదా దిగువ పెదవిలో ఎక్కడైనా సంభవించవచ్చు. కానీ ఇది దిగువ పెదవిపై సర్వసాధారణం. పెదవుల క్యాన్సర్ ఒక రకమైన నోటి క్యాన్సర్ పరిగణిస్తారు. దీనినే పొలుసుల కణ క్యాన్సర్ అంటారు. పెదవుల చుట్టూ కణాలు అసాధారణంగా పెరగడం వల్ల క్యాన్సర్ వస్తుంది.సిగరెట్, పొగాకు, సూర్యరశ్మికి ఎక్కువగా గురికావడం వల్ల పెదవుల క్యాన్సర్ వస్తుందని ఆంకాలజిస్ట్ డాక్టర్ వినీత్ తల్వార్ వివరిస్తున్నారు. సిగరెట్ కారణంగా పెదవులు నల్లబడటం కూడా ప్రమాద కారకం. సరసమైన చర్మం, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో దీని ప్రమాదం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. పెదవుల క్యాన్సర్ చికిత్సలో సాధారణంగా క్యాన్సర్‌ను తొలగించడానికి శస్త్రచికిత్స చేస్తారు. కొన్ని సందర్భాల్లో కీమోథెరపీ కూడా చేయవచ్చు. ఇతర క్యాన్సర్‌లతో పోలిస్తే పెదవి క్యాన్సర్ కేసులు తక్కువగా ఉన్నాయని డాక్టర్ తల్వార్ వివరిస్తున్నారు.

# కొవ్వును వెన్నలా కరిగించే మ్యాజిక్ డ్రింక్స్..



నేటి కాలంలో చాలా మంది స్థూలకాయం సమస్యతో బాధపడుతున్నారు. అధిక బరువును దీన్ని వదిలించుకోవడానికి జిమ్‌లో గంటల తరబడి చెమటోడ్చడం.. డైటింగ్.. ఆహారంలో మార్పులు లాంటివి అవలంభిస్తున్నారు. ఇంకా.. బరువు తగ్గించే ఖరీదైన శస్త్రచికిత్సలు కూడా చేయించుకుంటున్నారు. అయితే, అధిక బరువు విషయంలో అంత టెన్షన్ పడాల్సిన అవసరం లేదని.. ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా బరువును తగ్గించుకోవచ్చని చెబుతున్నారు. బరువు తగ్గడానికి మార్నింగ్ డ్రింక్ ఒక్కటే సరిపోదని.. మీరు తక్కువ సమయంలో బరువు తగ్గాలనుకుంటే, రాత్రి పడుకునే ముందు కొన్ని పానీయాలు తీసుకుంటే చాలా మంచిదని, వేగంగా బరువు తగ్గుతుందని చెబుతున్నారు. రాత్రి నిద్రించే ముందు తాగాల్సిన పానీయాలేంటో ఇప్పుడు తెలుసుకోండి..నిద్రపోవడానికి ముందు తీసుకోవాల్సిన పానీయాలు.. గ్రీన్ టీ: గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు, కాటెచిన్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీవక్రియను పెంచుతాయి.. ఇంకా కొవ్వును కాల్చే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. రాత్రిపూట గ్రీన్ టీ తాగడం వల్ల శరీరంలోని కొవ్వు తగ్గుతుంది.. నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఈ పానీయం రాత్రిపూట శక్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది.. ఇంకా అకాల ఆకలిని తగ్గిస్తుంది.

వాము నీరు: వాము నీరు కూడా బరువు తగ్గడానికి బాగా పనిచేస్తుంది.. వాము నీటిని తయారు చేయడానికి నీటిలో కొన్ని గంటలపాటు నానబెట్టి ఫిల్టర్ చేయాలి. వీలైతే.. కొంచెం వేడి చేసుకోని తాగండి..వాము నీరు పొట్ట సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంతోపాటు జీవక్రియను పెంచుతుంది. రాత్రిపూట జీర్ణక్రియ ప్రక్రియను మెరుగుపర్చి బరువు తగ్గడానికి సహాయపడుతుంది.వేడి నిమ్మ నీరు: నిమ్మకాయ రసాన్ని వేడి నీళ్లలో కలుపుకుని తాగడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది బరువును తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. లెమన్ వాటర్‌లో విటమిన్ సి ఉంటుంది.. ఇది శరీరం నుండి విషపూరిత పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఈ పానీయం ఆర్ద్రీకరణను నిర్వహిస్తుంది.. ఇంకా బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది.

సెలెరీ జ్యూస్: సెలెరీ.. చూడటానికి కొత్తిమీరలా ఉంటుంది. కానీ, దీనిలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. ఇది రాత్రిపూట త్రాగడానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన పానీయం. సెలెరీలో తక్కువ కేలరీలు, అధిక నీటి కంటెంట్ ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది.. రాత్రిపూట అనవసరమైన ఆకలిని తగ్గిస్తుంది. ఇది కాకుండా, ఇది నిర్విషీకరణలో కూడా సహాయపడుతుంది.. ఇంకా బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది.

# రోజూ రెండు స్పూన్ల అవిసె గింజలు మీ ఆహారంలో చేర్చుకోండి..



ఫ్లాక్స్ సీడ్స్..ఇవే మనందరికీ తెలిసిన అవిసె గింజలు.. ఈ చిన్న విత్తనాలలో ఎన్నో ఔషద గుణాలతో పాటు, మరెన్నో పోషక విలువలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మన రోజు వారి ఆహారంలో అవిసె గింజలను తీసుకోవడం వల్ల అంతులేని ప్రయోజనాలు దొరుకుతాయని నిపుణులు చెబుతున్నారు. మన దేశంలో వేల సంవత్సరాలుగా అవిసె గింజలను ఆయుర్వేద వైద్యంలో ఉపయోగిస్తున్నారు. అవిసె గింజలు నూనె, పొడి, మాత్రలు, క్యాప్సూల్స్ రూపంలో కూడా అందుబాటులో ఉన్నాయి. అవిసె గింజలో శరీరానికి అవసరమైన అనేక విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉన్నాయి. ఈ పోషకాలు తీసుకోవడం వల్ల ప్రమాదకర వ్యాధుల ముప్పు తగ్గుతుంది. అవిసె గింజలో శరీరానికి అవసరమైన అనేక విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి.అవిసె గింజలు అధిక రక్తపోటును తగ్గిస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచే ఆహారం. ఇది చర్మం మరియు జుట్టుకు కూడా మంచిది. వీటిని మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి మన శరీరాన్ని కాపాడుతుంది. అవిసె గింజలలో ఔషద గుణాలతో పాటు, ఎన్నో పోషక విలువలు ఉన్నాయి. వీటిలో లిగ్నాన్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ బి, మెగ్నీషియం, మాంగనీస్, ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలు తీసుకోవడం వల్ల ప్రమాదకర వ్యాధుల ముప్పు తగ్గుతుంది. అవిసె గింజల్లో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. అవిసె గింజల వినియోగం శరీరానికి అవసరమైన పోషణను అందించడమే కాకుండా క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. నానబెట్టిన అవిసె గింజలను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అవిసె గింజలలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. మీ ఆహారంలో వేయించిన అవిసె గింజలను చేర్చుకోవడం ద్వారా మీరు మలబద్ధకం, అజీర్ణం, కడుపులో గ్యాస్ మొదలైన వాటి నుండి ఉపశమనం పొందవచ్చు. డయాబెటిక్ పేషెంట్లలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో అవిసె గింజలు సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి కూడా మంచిది. అవిసె గింజలు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఈస్ట్రోజెనిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్, ఇతర రకాల క్యాన్సర్లను నివారించడంలో సహాయపడుతుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..